# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 22 ఆగస్టు, 2026 | పేజీలు : 08


## వేగంగా పెండింగ్ భూసేకరణ పూర్తి



వివరాలు మెయిన్‌లో...

# తప్పులు దొర్లితే ఎవరినీ ఉపేక్షించేది లేదు

### విధుల్లో నిర్లక్ష్యంపై ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం
### ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెవెన్యూ, హౌసింగ్‌పై మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష




**ప్రజాపక్షం/జగిత్యాల:** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం,అవినీతి,విధుల్లో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ఇకపై రెవెన్యూ,తహసీల్దార్,సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు,నిర్వహిస్తానని,నిఖీల్లో తప్పులు దొర్లితే ఎవరినీ ఉపేక్షించబోనని హెచ్చరించారు.ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ తో కలిసి శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు,రెవెన్యూ,హౌసింగ్ శాఖల అధికారులతో మంత్రి పొంగులేటి సుమారు నాలుగు గంటల పాటు విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సమస్యలు, భూ రీ సర్వే, 22ఏ కేసులు,భూ భారతి దరఖాస్తులు,అసైన్డ్ భూముల సమస్యలపై జిల్లాల వారీగా సమీక్షించారు.ఈరోజు సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు,ఇచ్చిన ఆదేశాలను ఈరోజు నుంచే కార్యాలయాల్లో అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష కేవలం మొదటి సమావేశం మాత్రమేనని,ఇకపై ఆకస్మిక తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

**తహసీల్దార్ సస్పెన్షన్‌కు ఆదేశం :** విధుల్లో నిర్లక్ష్యం వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి గారు ఆదేశించారు. మరికొంత మంది అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు."అధికారులు పద్ధతి మార్చుకోవాలి.ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు" అని మంత్రి గారు హెచ్చరించారు.అధికారులు తమకు కేటాయించిన హెడ్‌క్వార్టర్లలో నివాసం ఉంటున్నారా లేదా అనే అంశంపై నివేదిక తెప్పించాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రజలతో అధికారులు, సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. . ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలన్నారు.క్షేత్రస్థాయిలో చిన్న రెవెన్యూ సమస్యను కూడా అధికారులు గుర్తించి పరిష్కరించాలన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖపై ఉన్న అవినీతి మచ్చను చెరిపేలా అధికారులు పనిచేయాలని అన్నారు. అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలితే సస్పెన్షన్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు రూ.లక్ష డిమాండ్ చేసినట్లు మహిళ ఫిర్యాదు చేసిన ఘటనపై సంబంధిత తహసీల్దార్‌కు ఛార్జ్ మెమో జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టర్లకు సమాచారం ఇవ్వకుండానే ఆకస్మిక తనిఖీలకు వస్తానని మంత్రి స్పష్టం చేశారు.రీ సర్వే, ఇందిరమ్మ ఇళ్లపై వేగంభూ రీ సర్వే పనులను పెండింగ్‌లో పెట్టే అధికారులపై చర్యలు తప్పవన్నారు. లైసెన్సు సర్వేయర్లకు ప్రతి 15 రోజులకు ఎకరాకు రూ.60 చొప్పున చెల్లించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశలోని ఎల్3 సమస్యలను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని, రెండో దశ ఇళ్ల మంజూరుకు ముందు లబ్ధిదారుల అర్హతను రెండుసార్లు పరిశీలించాలని ఆదేశించారు. 22ఏ, అసైన్డ్ భూముల కేసులను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే 24 గంటలూ పనిచేసి కేసులను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశం ప్రారంభం మాత్రమేనని.,ఇకపై కార్యాలయాల పనితీరు,అధికారుల విధి నిర్వహణ,ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

### జగిత్యాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** జగిత్యాల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర సమాచార శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం జిల్లాలో పర్యటించారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పలు అంశాలపై మంత్రికి వినతి పత్రాలు అందజేసారు. అలాగే జగిత్యాల పట్టణం ,అర్బన్ మండలం నూతన తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం చేయుట గురించి,బీర్పూర్ మండలంలో తహసీల్దార్ కార్యాలయం మంజూరు చేయుట గురించి వినతి పత్రాలు అందజేశారు.

# రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు

### భారీ అవకతవకలు జరిగినట్లు గుర్తించిన అధికారులు
### అదుపులో ఓ మిల్లు నిర్వాహకుడు పరారీలో మరో నిర్వాహకుడు



**ప్రజాపక్షం/చెన్నూరు:** కోట్ల రూపాయల ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న రైస్ మిల్లర్ల నిర్వాకం చెన్నూరు మండలంలో వెలుగుచూసింది. శుక్రవారం విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ అధికారులు కత్తరశాలలోని శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్లు, ఆస్నాద్ గ్రామంలోని సోమేశ్వర రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీ అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్లు నిర్వాహకుడు సుమారు రూ.2 కోట్ల విలువైన 11 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు అధికారులు గుర్తించారు. దీంతో సదరు మిల్లును సీజ్ చేసి, నిర్వాహకుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. కాగా, సోమేశ్వర రైస్ మిల్లు నిర్వాహకుడు పరారీలో ఉండటంతో అక్కడ జరిగిన అవకతవకలను ఇంకా పూర్తిగా అంచనా వేయలేదని అధికారులు తెలిపారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని, ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# నిషేధిత భూముల సమస్యను పరిష్కరించే వరకు నిద్రపోను

### కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల



**ప్రజాపక్షం / కొత్తపల్లి :** 22 ఏ నిషేదిత భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న బాధితుల సమస్యను పరిష్కరించే వరకు తాను నిద్రపోనని మీ కష్టాన్ని నా కష్టంగా భావిస్తానని కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శుక్రవారం 22 ఏ నిషేదిత భూముల బాధితులతో వెలిచాల ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను సుదీర్ఘంగా అడిగి తెలుసుకున్నారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి నుంచి బాధితులు వందలాది మంది తరలివచ్చారు. ఎన్ని సర్వే నంబర్లు నిషేదిత జాబితాలో ఉన్నాయి. ఎన్ని ఎకరాల భూమి ప్రభావితమైంది, ఎక్కడెక్కడ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి తదితర వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి డివిజన్‌ల పరిధిలో దాదాపు 140 సర్వే నంబర్లలో 1000 ఎకరాలకు పైగా భూములు 22 ఏ నిషేదిత జాబితాలోకి వెళ్లినట్లు బాధితులు రాజేందర్ రావు దృష్టికి తీసుకువచ్చారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో భూముల క్రయవిక్రయాలు జరగక బ్యాంకు రుణాలు, ఇతర ఆర్థిక అవసరాలు తీరక అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. బాధితుల సమస్యలను పూర్తిగా విన్న రాజేందర్ రావు మాట్లాడుతూ మీ బాధ్యతను నా మీద వేసుకొని సమస్య పరిష్కారం అయ్యేవరకు నేను మీతో ఉంటానని అతి త్వరలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. 22 ఏ భూముల సమస్యను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో మాట్లాడానని ఆమె కూడా సానుకూలంగా స్పందించారని రాజేందర్ రావు తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మాట్లాడుతూ 22 ఏ నిషేదిత భూముల సమస్యల పరిష్కారానికి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆయన నాయకత్వంలో బాధితులందరినీ సమన్వయం చేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్య పరిష్కరించేందుకు కలిసికట్టుగా ముందుకు సాగుతామని అన్నారు.

## కర్ర రాజశేఖర్‌కు వెలిచాల పరామర్శ

ప్రజాపక్షం / కొత్తపల్లి: అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ మాతృమూర్తి కర్ర లక్ష్మీ భాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి వెలిచాల రాజేందర్ రావు శుక్రవారం సాయంత్రం శనిగరంలోని వారి నివాసానికి వెళ్లి రాజశేఖర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీ భాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, అనంతుల రమేశ్ తదితరులు పాల్గొని లక్ష్మీ భాయి చిత్ర పటానికి నివాళులర్పించారు.

## ఇసుకరీచ్ ఏర్పాటు చేయాలని వినతి



ప్రజాపక్షం/జమ్మికుంట : మండల ప్రజలకు ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇసుక రీచ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతూ బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దొంతరవేన రమేశ్ మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని ప్రజలు గృహ నిర్మాణ పనులకు, అలాగే ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని జమ్మికుంట మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వివరించారు. ఇసుక రీచ్ ఏర్పాటు చేయని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, మాజీ మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సర్పంచులు కేడిదే కుమార్ స్వామి, గరికడి శ్రీధర్, నాయకులు పుల్లూరి ఈశ్వర్, నాగపురి విక్రమ్, కొట్టాల మల్లేశ్, భీమిలి వెంకటేశ్వర్లు, శెట్టి హరీశ్, కనబోయిన సమ్మయ్య, భీమిలి కిషన్ రావు, గరిగంటి శ్రీధర్, లింగమూర్తి, శ్రీనివాస్, ఆవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌పిజి వినియోగదారులు ఇ ఎవైసి పూర్తి చేసుకోవాలి

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ఫర్ ఎల్‌పిజి (డిబిటిఎల్), ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పిఎంయువై) పథకాల పరిధిలోకి వచ్చే గృహ సంబంధమైన ఎల్‌పిజి వినియోగదారులుఇకెవైసి వంద శాతం పూర్తి చేయాలని భారత ప్రభుత్వ పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ అన్ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేసినందున గృహ సంబంధమైన ఎల్‌పిజి గ్యాస్ వినియోగదారులు సంబంధిత గ్యాస్ ఏజెన్సీలో గానీ డెలివరీ బాయ్స్ వద్ద గానీ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల మొబైల్ ఆప్స్ ద్వారా ఉచితంగా ఇకెవైసి త్వరగా పూర్తి చేయవలసిందిగా కరీంనగర్ జిల్లా పౌర సరఫరాల అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బిజెపి నేతల వ్యాఖ్యల్లో డొల్లతనం

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ పర్యటనలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా, డొల్లతనంగా ఉన్నాయని రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి విమర్శించారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, పిసిసి ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్ లతో కలిసి కరీంనగర్ లోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని, పేద, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తు మారాలంటే విద్యే ఏకైక మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారని, అందుకు అనుగుణంగానే ప్రభుత్వం రూ.2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కు కేటాయించి, అందులో రూ.2,050 కోట్లు తక్షణమే విడుదల చేసిందని తెలిపారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు సర్టిఫికెట్లు నిలిపివేయడం వల్ల విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ, విదేశీ అవకాశాలు దెబ్బతింటున్నాయని గుర్తించిన ప్రభుత్వం, ఫీజు బకాయిలున్నా పరీక్షలు ముగిసిన వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వాలని కళాశాలలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. విమర్శలు చేస్తున్న బిజెపినేతలు ముందు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఈ పథకం ఎక్కడ అమలవుతోందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం డి తాజ్, వెన్నం రజిత రెడ్డి,మాదాసు శ్రీనివాస్, అమీర్, కుంభాల రాజు కుమార్,సామ్రాట్, బొమ్మ రాతి సాయి పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన పేరుతో కస్టడీలోకి తీసుకోవడం అప్రజాస్వామికం

### జగిత్యాల జిల్లా మాజీ జెడ్‌పి చైర్ పర్సన్ వసంత



ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జగిత్యాల పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ప్రివెంటివ్ కస్టడీలోకి తీసుకోవడం అప్రజాస్వామిక మని జగిత్యాల జిల్లా మాజీ జెడ్‌పి చైర్ పర్సన్ దావ వసంత మండిపడ్డారు.బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ వసంత మాట్లాడారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించడం,ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం,శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రతి రాజకీయ పార్టీకి ఉన్న ప్రజాస్వామ్య హక్కు అని అలాంటి హక్కులను అడ్డుకునే విధంగా మంత్రి పర్యటన పేరుతో బిఆర్ఎస్ నాయకులను ప్రివెంటివ్ కస్టడీలోకి తీసుకోవడం తీవ్రంగా అభ్యంతరకరమన్నారు.ప్రశ్నించే గొంతులను ప్రివెంటివ్ కస్టడీలతో అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించడం సరికాదన్నారు.ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడకుండా అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం తన అసహన వైఖరిని బయటపెట్టిందన్నారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును గౌరవించాలన్నారు.పోలీసు చర్యలతో ప్రజల గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేస్తున్నామన్నారు.నాయకులు దావ సురేష్,శీలం ప్రవీణ్, బల్సెని వెంకటేశ్వర రావు ,గాజుల రాజేందర్,చెట్పల్లి సుధాకర్,సింగరావు, రమేష్ రావు,చింతల గంగాధర్ సామలరాజశేఖర్ ,గంగారెడ్డి,ప్రణయ్,మనోజ్,మనీ,సల్మాన్,లక్ష్మ ణ్,నక్క జీవన్,నవీన్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ గొంతుక పత్రిక ఆవిష్కరణ

ప్రజాపక్షం/పెద్దపల్లి : తెలంగాణ ఎన్‌జిఒల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ ల పిలుపుమేరకు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ టిఎన్‌జిఒస్ సంఘం పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో టీఎన్జీవోస్ అధికారిక జెండా, సంఘ కండువా, ఉద్యోగ గొంతుక మాసపత్రికలను ఘనంగా ఆవిష్కరించారు. "ఉద్యోగ గొంతుక" ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం సంఘం మరింత బలోపేతంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. **మూడు ప్రధాన ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలి:** ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో నిర్వహించనున్న మూడు ప్రధాన కార్యక్రమాలను ఘనంగా విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఆగస్ట్ 27 న జరగబోయే జిల్లా కేంద్రంలో మహా ధర్నా, సెప్టెంబర్ 1 న జరగబోయే పెన్షన్ విద్రోహ దినం నిరసన, సెప్టెంబర్ 10 న చలో హైదరాబాద్ – మహా ధర్నా కార్యక్రమాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు పాల్గొని ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకురావాలని,ఉద్యమాన్ని విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, టిఎన్‌జిఒ అసోసియేట్ అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి కృషి

ప్రజాపక్షం / కొత్తపల్లి : కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్ లిమిటెడ్ నూతన పాలకవర్గం శుక్రవారం తీగలగుట్టపల్లిలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ వెలిచాల రాజేందర్ రావును ఆయన స్వ గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు రాజేందర్ రావును శాలువాతో సత్కరించి పూలబొకె అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ గొర్రెల పెంపకందారుల సంక్షేమం కోసం నూతన పాలకవర్గం సమిష్టిగా పని చేయాలని ఆకాంక్షించారు. సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం అయ్యేలా పాలక వర్గం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీం నగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూ నియన్ లిమిటెడ్ నూతన చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్, వైస్ చై ర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమతోపాటు డైరెక్టర్లు అగిత రవీందర్, కాల్వ సురేశ్ యాదవ్, చొటపల్లి రంజిత్ యాదవ్, జిల్లెల్ల పరశురాములు యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, దాడి సదయ్య యాదవ్, దానే ఓదెలు కురుమ, బండి మల్లయ్య యాదవ్, ముక్కెర సదానందం యాదవ్, సందబోయిన ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## బిజెపి నేతల ముందస్తు అరెస్టు..

ప్రజాపక్షం /ముస్తాబాద్ : రైతు గోస బిజెపి భరోసా పేరుతో యూరియా కొరతపైబిజెపి ఆందోళనకు సిద్ధమైంది. తెలంగాణలో యూరియా కొరత లేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో రైతులకు యూరియా అందడం లేదని ముస్తాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి ఆరోపించారు. గత కొన్ని రోజులుగా యూరియా బస్తాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని.ఆన్‌లైన్‌లో 800 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు కనిపించినా కేవలం మూడు సెకన్లలోనే స్టాక్ జీరోగా మారుతోందని బిజెపి నేతలు ప్రశ్నిస్తున్నారు. యూరియా బస్తాలు ఎక్కడికి వెళ్తున్నాయి? దళారుల చేతుల్లోకి చేరుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులతో కలిసి 'చలో యూరియా గోదాం' కార్యక్రమానికి బిజెపి ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు ఆయనతో పాటు పలువురు బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శ్రీనివాసరావు, చిగురు వెంకన్న, మహేష్, తిరుపతి, ఉన్నారు.

## సూపర్ మార్కెట్‌లో దొంగతనం

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామం బస్టాండ్ సమీపంలోని ఫ్రెండ్లీ సూపర్ మార్కెట్‌లో అర్ధరాత్రి జరిగిన దొంగతనం స్థానికంగా కలకలం రేపింది. సూపర్ మార్కెట్ యజమాని పాతూరి రాజేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి ఎప్పటిలాగే షాపు బంద్ చేసి ఇంటికి వచ్చానని, మరుసటి రోజు ఉదయం మూడు గంటల ప్రాంతంలో తన షాప్ పక్కన గల కోల తిరుపతి హోటల్ ఓపెన్ చేసే సమయంలో సూపర్ మార్కెట్ ఓపెన్ చేసి ఉందని తెలుపగా వెంటనే వెళ్లే సరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగుల గొట్టి, షాప్ తెరిచి కౌంటర్‌లోని 15వేల రూపాయలు ఎత్తుకెళ్లారని తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ ఎన్ రమేష్ తెలిపారు.

## మాజీ చైర్‌పర్సన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ కౌన్సిలర్లు

### దమ్ము, ధైర్యం అంటే ఏంటో వచ్చే ఐదేళ్ల అభివృద్ధిలో చూపిస్తాం: మహిళా కౌన్సిలర్లు

ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శిరీష, మూడపల్లి నీలమ్మ పాల్గొని గత మున్సిపల్ పాలకవర్గం వహించిన నిర్లక్ష్యాన్ని, చేపట్టిన అక్రమాలను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. సమావేశంలో కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, గత పాలకవర్గంలో తన సతీమణి కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న 2023 సమయంలో రాజన్న ఆలయ గుడి గోపురం నుంచి కిలోమీటర్ పరిధిలో గోపురం కంటే ఎక్కువ ఎత్తులో, అంటే 10 మీటర్లు దాటి ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదనే స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఆ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రధానంగా రెండు షాపింగ్ మాల్స్‌తో పాటు ఒక గ్రాండ్ హోటల్‌పై అప్పట్లోనే అధికారులకు ఫిర్యాదు చేసినా నాటి మున్సిపల్ పాలకవర్గం ఎలాంటి చర్యలూ తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. అక్రమ నిర్మాణదారులతో కుదుర్చుకున్న లోపాయికారీ ఒప్పందాల వల్లే నాటి పాలకవర్గం ఆ నిర్మాణాలను ఆపలేకపోయిందని, ఆధారాలతో సహ నిరూపించినా చర్యలు తీసుకోలేదని స్పష్టం చేశారు.తమ పరిధిలోని 9వ వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గతంలో ఆధారాలతో చూపించినా నాటి పాలకులు పట్టించుకోలేదని, తన వార్డులో అవగింజంత తప్పు కూడా జరగలేదని శ్రీనివాస్ తేల్చిచెప్పారు. ఒకవేళ తప్పు జరిగినట్లు భావిస్తే ఆధారాలతో నిరూపించాలని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు.మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి డిప్రెషన్‌లో ఉండి ప్రస్తుత పాలకవర్గంపై ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తే ఎంతమాత్రం సహించేది లేదని కౌన్సిలర్లు హెచ్చరించారు. మాజీ చైర్‌పర్సన్ అనే గౌరవంతో నదుచుకుంటుంటే, దానిని ఆసరాగా తీసుకుని బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరికాదన్నారు. గత మున్సిపల్ పాలనలో జరిగిన ప్రతి అవకతవకలపై వారు కోరుకున్నట్లే కచ్చితంగా విజిలెన్స్ విచారణ జరిపిస్తామని తెలిపారు. నాటి హయాంలో వారు చేసిన అవకతవకల పరిణామాల వల్ల ఈరోజు అధికారులు బలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకేమీ కాదనే భ్రమల్లో ఉన్నారని, కానీ ఏ ఒక్కరినీ చివరి వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు కుమ్మరి శిరీష, మూడపల్లి నీలమ్మ మాట్లాడుతూ, మున్సిపల్ పాలకవర్గంపై మాజీ చైర్‌పర్సన్ అయి ఉండి, బాధ్యతాయుతమైన రాజకీయాలలో ఉంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. రామతీర్థపు మాధవి మాట్లాడిన దమ్ము, ధైర్యం అనే విషయాలకు తమ వద్ద సమాధానం ఉందన్నారు. ఆమె సవాల్ చేసిన దమ్ము, ధైర్యాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రత్యక్షంగా చూపిస్తామని మహిళా కౌన్సిలర్లు గట్టి కౌంటర్ ఇచ్చారు. గత మున్సిపల్ పాలనలో జరిగిన ప్రతి అక్రమాన్ని త్వరలోనే ప్రజా క్షేత్రంలో ఉంచుతామని స్పష్టం చేశారు.

## పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాపక్షం/జమ్మికుంట: హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంకకు చెందిన గూడ జగదీశ్వర శర్మ కూతురు అనారోగ్యం కారణంగా మరణించగా జమ్మికుంట పట్టణంలోని రాము హాస్పిటల్‌లో శుక్రవారం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ ఉన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం అభినందనీయం

ప్రజాపక్షం /మల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ కార్డు రూపంలో రేషన్ కార్డులు అందించడం ఎంతో సంతోషదాయకమని గుండంపల్లి గ్రామ సర్పంచ్ దవ్వుల పద్మ నరసయ్య అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలోని అర్హులైన వారికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుపేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ నరసయ్య, ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, జీపిఐ ప్రసాద్,నాయకులు మిద్దె అంజయ్య, మల్లయ్య,గంగాధర్, తిరుపతి,కిరణ్ ,విజయ ,రాములు,గంగారెడ్డి,తదితరులున్నారు.

## గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలుర)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఖాళీలు ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ రావుతెలిపారు.ఎంపిసి, బిపిసి గ్రూపుల్లో ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ఆసక్తి అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 24న ఉదయం 10 గంటలకు కళాశాలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు ఈ అవకాశాన్ని అర్హులైన వి ద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రి న్సిపాల్ న949 318 8495 సంప్రదించవలసిందిగా కోరారు.

## విద్యార్థినిలకు యోగా, ఆత్మరక్షణ శిక్షణ

ప్రజాపక్షం/గోదావరిఖని : యువ విద్యార్థుల్లో విద్య, ఆరోగ్యం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఎన్‌టిపిసి రామగుండం తెలంగాణ విద్యా, సాధికారత ఆధ్వర్యంలో స్థానిక జ్యోతినగర్‌లోనిజెడ్‌పి ఉన్నత పాఠశాలకు 40 డ్యూయల్ డెస్క్ బెంచీలను శుక్రవారం పంపిణీ చేశారు. అదేవిధంగా దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత సమక్షంలో మూడు నెలలపాటు యోగా, ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. 8వ, 9వ తరగతి విద్యార్థినిలకు యోగా మ్యాట్‌లు టీషర్టులు, ట్రాక్ ప్యాంటులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించిన శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్



ప్రజాపక్షం/కరీంనగర్: తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలను శుక్రవారం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ సందర్శించారు.ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ని కలిసి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సంరక్షణ, విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వి . సి. ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలలను నడపడం అంటే ఓపికతో కూడుకున్న పని అని, మారుతున్న కాలంలో మానసిక వైకల్యం ఉన్న పిల్లలను సంరక్షించడంలో తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారిని చదివించడం కోసం వారికి ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ లాంటివి చేపించడం, వృత్తి విద్య నైపుణ్యాన్ని పెంపొందించడం హర్షించదగ్గ విషయమని, పాఠశాల అధ్యాపకుల, ఆయాల ధైర్యాన్ని ఓపిక తత్వాన్ని అభినందించడంలో ఏమాత్రం సందేహించాల్సిన అవసరం లేదని, పాఠశాల నిర్వహణ కోసం ట్రస్ట్ చైర్మన్ వెంకట రె డ్డి, సభ్యుల కృషి అభినందనీయమని వి.సి ఉమేష్ కుమార్ కొనియాడారు. మొదటిసారి పాఠశాలకు విచ్చేసిన వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కు పాఠశాల తరపున చైర్మన్ వెంకటరెడ్డి శాలువాతో సత్కరించి,జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ప్రిన్సిపల్ సతీష్,అడ్మినిస్ట్రేటర్ బాల్ రాజ్,సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,పాఠశాల అధ్యాపకులు,సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలశ్ వందన్ అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/ధర్మపురి : సంత్ శిరోమణి రవిదాస్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్దబిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో 'కలశ్ వందన్ అభియాన్' పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ కుల, వర్ణ భేదాలకు అతీతంగా సమాజంలో ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. కాశీలోని సంత్ రవిదాస్ మహారాజ్ జన్మస్థలం నుంచి సేకరించిన పవిత్ర మట్టితో పూజించిన కలశాలను దేశంలోని అన్ని రాష్ట్రాలకు పంపించినట్లు తెలిపారు.తెలంగాణకు చేరిన పవిత్ర కలశాన్ని 33 జిల్లాలకు తీసుకెళ్లి రవిదాస్ మహారాజ్ సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.ఈ నెల 23న ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో తెలంగాణలోని 33 జిల్లాలకు పవిత్ర కలశాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, బిజెపి జాతీయ, రాష్ట్ర నాయకులు, పార్టీ పదాధికారులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్ కుమార్, సీనియర్ నాయకులు బందారి లక్ష్మణ్, కస్తూరి మురళి, రాయల రవికుమార్ సిందే, పల్లెర్ల సురేందర్, స్తంభం కాడి శ్యామ్,పట్టణ ప్రధాన కార్యదర్శులు తిరుమందాస్, సత్యనారాయణ,సంగి మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలపై చలో కలెక్టరేట్

### ఆటో ర్యాలీకి నేతృత్వం వహించిన వ్యాల్ల హరీష్ రెడ్డి

ప్రజాపక్షం/గోదావరిఖని: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జెఎసిఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పిలుపుతో శుక్రవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని చౌరస్తా నుంచి వ్యాల్ల హరీష్ రెడ్డి, ఆటో యూనియన్‌జెఎసిరాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్యలపై ఈ నెల 24 నుంచి రాష్ట్ర వ్యాప్త నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు.

**ఆటో డ్రైవర్ల ప్రధాన డిమాండ్లు :** ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నష్టపరిహారం, నెలవారీ రూ.12 వేల జీవనభృతి, రూ.1,000 కోట్లతో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గింపు, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక భీమా, అక్రమంగా నడుస్తున్న టూ వీలర్ ట్యాక్సీలపై నిషేధం, రైల్వే స్టేషన్లు–బస్టాండ్ల వద్ద అధికారిక ఆటో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, 50 ఏళ్లు పైబడిన ఆటో డ్రైవర్లకు రూ.10 వేల గౌరవ పెన్షన్, ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాల నియంత్రణ, గ్రేటర్ హైదరాబాద్‌లో ఆటో మీటర్ రేట్ల పెంపు, ఆటోలకు స్టేట్ పర్మిట్, ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు స్థలాలు–ఇళ్ల నిర్మాణం, ఆటో కార్మిక రంగాన్ని ప్రత్యేక పరిశ్రమగా గుర్తించడం తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో 24 తారీకు నుంచి నిరవధిక సమ్మె చేపడతామని కలెక్టర్కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఆటోజెఎసి నాయకులు, తదితర ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి : డా. రఘు చిట్నేని

ప్రజాపక్షం/ మెట్‌పల్లి : ఎఐటియుసి జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఏశమేని గణేష్‌ను టిఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మెట్‌పల్లి పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏశమేని గణేష్‌తో పాటు ఎఐటి యుసి సహాయ కార్యదర్శి ఎండి ఉస్మాన్, కౌన్సిల్ మెంబర్ కాతా వినయ్, మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ యూనియన్ కోశాధికారి మాతంగి శ్రావణ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ మెట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఏశమేని గణేష్ ఎఐటియుసి జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషకరమన్నారు.కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తానని డాక్టర్ రఘు తెలిపారు.త్వరలోనే కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా కార్మికుల హక్కుల కోసం పోరాడే బాధ్యతగా భావిస్తున్నానన్నారు.కార్మికులకు కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత,సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు అవసరమైన సందర్భాల్లో కార్మికుల తరపున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ లింగంపల్లి సంజీవ్, రాజన్న,కోరుట్ల రాజ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## జి.డి.నగర్‌లో డ్రైనేజీ పనులు ప్రారంభం

ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్ గ్రామంలో డి.ఎం.ఎఫ్.టి. నిధులు రూ.15 లక్షలతో చేపట్టిన మురుగు కాలువ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సూర రమ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పనులు ప్రారంభించిన అనంతరం డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య మాట్లాడుతూ, గ్రామంలో దీర్ఘకాలంగా నెలకొన్న మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును తాను కోరిన వెంటనే నిధులు మంజూరు చేసినట్లు సమ్మయ్య తెలిపారు. ఈ నిధులతో మొదటి విడతగా రూ.5 లక్షలతో ఓర్సు ఎల్లస్వామి ఇంటి నుంచి నర్ర కుమార్ ఇంటి వరకు కాలువ నిర్మాణం జరుగుతుందన్నారు. ఉప సర్పంచి ముత్యాల ఉదయ్, వార్డు సభ్యులు కొమిరే జ్యోతి రాజు, కంకటి శ్రీనివాస్‌గౌడ్, సూర స్వరూప, సూర చిన్న మల్లయ్య, తపట్ల మోహన్, చొక్కాల వైష్ణవిఉదయ్, ఒల్లెపు అంజుకుమార్, సట్ల అశోక్, కొండ్రా సాయి, జంపాల శారద, మాజీ వార్డు సభ్యులు ఓర్సు ఎల్లస్వామి, సంపంగి కుమార్, కొమిరే సురేష్, పాల్గొన్నారు.

## పోలీసు క్రీడా పోటీలను ప్రారంభించిన సిపి

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ గోదావరిఖని ఆర్‌సిఒ క్లబ్‌లో 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్2026 క్లస్టర్‌సి కాళేశ్వరం జోన్ పోలీస్ క్రీడా పోటీలను రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ప్రారంభించారు. షటిల్ బ్యాడ్మింటన్, లాన్ టెన్నిసన్, సన్ టెన్నిస్ విభాగాల్లో ఓపెన్, వయస్సు కెటగిరీల్లో నిర్వహించే ఈ పోటీల్లో జోన్ పరిధిలోని కొమురంభీమ్, ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీసు క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులు వచ్చేనెల 7, 8, 9వ తేదీల్లో హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో కాళేశ్వరం జోన్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. అదనపు డిసిపి(అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసిపిఎం.రమేష్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, రమేష్, మల్లేశం, ఆర్ఎస్ఐలు పాల్గొన్నా రు.

## పెద్దపల్లి జిల్లా డిపిఆర్‌ఒగా తిరుమల బాధ్యతలు స్వీకరణ

ప్రజాపక్షం/పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిణి (డిపిఆర్ఒ)గా బి.తిరుమలను ప్రత్యేక కమిషనర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి శ్రీ హర్ష ని మర్యాద పూర్వకంగా కలసి బి. తిరుమల శుక్రవారం పెద్దపల్లి జిల్లా డిపిఆర్‌ఒగా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశమై శాఖకు సంబంధించిన కార్యక్రమాలు, మీడియా సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వృద్ధురాలి మెడలో బంగారం చోరీ

ప్రజాపక్షం / కౌటాల: కౌటాల మండలంలోని తలోడి గ్రామంలో నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలోని బంగారాన్ని గుర్తుతెలియని వ్యక్తి లాక్కెళ్లాడు. గ్రామానికి చెందిన కొంపరి గౌరక్క (70) తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తుండగా దుండగుడు లోపలికి ప్రవేశించి, ఆమె మెడలో ఉన్న సుమారు అర తులం బంగారాన్ని తెంచుకుని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు కౌటాల సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## శ్రీ కనకసోమేశ్వర ఆలయ అభివృద్ధికి శాయశక్తుల కృషి



ప్రజాపక్షం/మల్లాపూర్ : అతి పురాతన ఆలయంగా ఎత్తైన కొండపై వెలసిన శ్రీ కనక స్వామి ఆలయ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన స్థపతి వల్లి నాయగం ఆలయానికి విచ్చేయగా ఆయనతో కలిసి కొండపైన దాతల సహకారంతో దాదాపు 50 లక్షల రూపాయలతో నిర్మించే రాజగోపురం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,వి డి సి అధ్యక్షుడు క్యాతం సురేష్ రెడ్డి,ఉపాధ్యక్షుడు గంగా నరసయ్య,గ్రామస్తులు వెల్మల రాజారెడ్డి,ముత్యాల నరేష్, రమేష్,కుల రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## స్విమ్మింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో 'సింగరేణి'కి పతకాలు

ప్రజాపక్షం/గోదావరిఖని : తెలంగాణ మాస్టర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 15 పతకాలు సాధించిన సింగరేణి రామగుండం ఆర్జి1 ఏరియా క్రీడాకారులను జీఎం డి.లలిత్‌కుమార్ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 15, 16న హైదరాబాద్ అంబర్‌పేటలోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్‌లో జరిగిన 11వ తెలంగాణ స్థాయి పోటీల్లో సింగరేణి క్రీడాకారులు మాదిరెడ్డి శ్రీధర్, మంగా వెంకటేశ్వర్లు, రాపర్తి ప్రశాంత్, ఆర్.రామారావు, బంగారి రాజయ్య, ఎ.రమేష్‌లు వివిధ విభాగాల్లో పాల్గొని పలు పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంత రావు, స్విమ్మింగ్ కోచ్ కృష్ణమూర్తి, స్విమ్మింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ఆరోపించారు.ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జగిత్యాలలో శుక్రవారం ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. సమగ్ర వివరాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని దరఖాస్తులకే పరిమితం చేయకుండా, అర్హులైన నిరుద్యోగ యువత అందరికీ స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని అన్నారు. పోలీస్ శాఖలో 20 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు డిజిపి ప్రకటించినప్పటికీ కేవలం 7 వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను మోసం చేయడమేనని విమర్శించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నరేష్ పటేల్,జిల్లా నాయకులు జి.విజయ్, ప్రవీణ్, ఆకుల చందు, బ్లెసన్,మాణితేజ, వంశీ,వినయ్, పాల్గొన్నారు.

## యాప్ ద్వారానే ఎరువుల బుకింగ్

ప్రజాపక్షం /ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం లో ఎరువుల విక్రయాల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్ ఎఫ్ ఎస్ ) యాప్ ఆగస్టు 21, నుంచి అందుబాటులోకి వచ్చిందని ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని రకాల ఎరువులను ఈ సెంట్రల్ యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. రైతులు ఆధార్ లేదా రైతు రిజిస్ట్రేషన్ ఐడీ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

# వయోవృద్ధుల హక్కులకు చట్టమే రక్షణ

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : వయో వృద్ధుల హక్కులకు చట్టాలే అండగా నిలిచి రక్షిస్తాయని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు చిట్టి చంద్ర ప్రకాశ్ రెడ్డి, పెరుక గంగయ్యలు అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సంస్థ చైర్మన్ ఎస్. శివకుమార్ అనుమతితో ఇంఛార్జి కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాణి ఆదేశాలతో న్యాయ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం కరీంనగర్‌లోని ప్రణామ్ సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పాల్గొని తల్లిదండ్రులు వయో వృద్ధుల నిర్వహణ, సంక్షేమ చట్టం2007, నిబంధనలు2011లోని ముఖ్యమైన అంశాలను వివరించారు. వయో వృద్ధుల సంరక్షణ, పోషణ బాధ్యత, వారి హక్కుల పరిరక్షణ, నిర్లక్ష్యం, వేధింపులకు గురైన సందర్భాల్లో అందుబాటులో ఉన్న చట్టపరమైన పరిష్కారాలపై న్యాయవాదులు అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సేవలు, పొందే హక్కు, అర్హులైన వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం పొందకుండా వెనుకడుగు వేయాల్సిన అవసరం లేదని అర్హత ఉన్నవారు జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. కోర్టు కేసులను సత్వరంగా పరస్పర అంగీకారంతో లోక్ అదాలత్ ఒక సమర్థవంతమైన ప్రత్యామ్నాయమని తెలిపారు. చట్టం తెలుసుకోవడం మాత్రమే కాకుండా అవసరమైన సమయంలో చట్టాన్ని ఉపయోగించుకోవడమే నిజమైన సాధికారత అని పేర్కొన్నారు. ప్రణామ్ సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ గౌరవ అధ్యక్షులు ఉచ్చిడి మోహన్ రెడ్డి, కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి, కోశాధికారి చింతల సత్యనారాయణ, లీగల్ ఎయిడ్ అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఎలుగు తన్మయి, విశ్రాంత రెవెన్యూ అధికారి ఈశ్వరయ్య, డేకేర్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మునిబ్ ప్రతిభ సుల్తానాబాద్ క్రీడాకారులకు ఆదర్శం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : వాలీబాల్ క్రీడలో ముడి కనబరిచిన అత్యున్నత ప్రతిభ ఇతర క్రీడాకారులకు ఆదర్శమని స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు అన్నారు.వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి సిరిసిల్లలోని ప్రతిష్టాత్మక వాలీబాల్ అకాడమీలో శిక్షణ పొందేందుకు ఎంపికైన సుల్తానాబాద్‌కు చెందిన యువ క్రీడాకారుడు మునిబ్‌ను శుక్రవారం సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షుడు, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్ ఆధ్వర్యంలో మునీబ్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరింత కృషి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతలో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంది. సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే మునీబ్ లాంటి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరు. మునీబ్ సాధించిన ఈ అవకాశం సుల్తానాబాద్ యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం అని ముత్యాల రవీందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మునిసిపల్ కౌన్సిలర్,సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు గాజుల రాజమల్లు, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, కౌన్సిలర్ లు వర ప్రదీప్,గాదాసు రవి,కుమార్,సుల్తానాబాద్ ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, మొబీన్, అజ్జు,క్రీడాకారులు,క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు..

ప్రజాపక్షం /మెట్‌పల్లి : విద్యార్థులు విద్యార్థి దశలోనే జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సూచించారు.మెట్‌పల్లి పట్టణంలోని మైనారిటీ పాఠశాలతో పాటు మెట్లచిట్టాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎమ్‌జెపి) పాఠశాలను ఎమ్మెల్యే సంజయ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, లక్ష్యాలు,భవిష్యత్ ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. "మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. కష్టపడి చదివి ఉన్నత



స్థాయికి ఎదిగి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలి" అని ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలల్లోని మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు.పాఠశాల అవసరాలను తెలుసుకుని,విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# డబుల్ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ప్రజాపక్షం / గన్నేరువరం: గన్నేరువరం జనం జనం ప్రభంజనం అంటూ గులాబీ దండు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపుమేరకు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన మహా పాదయాత్ర గన్నేరువరం నుంచి రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజీ వరకు విజయవంతంగా సాగింది. అడుగడుగునా గ్రామగ్రామాన ప్రజలు మహా పాదయాత్ర నిర్వహిస్తున్న రసమయి బాలకిషన్‌కు ఘన స్వాగతం పలుకుతూ నీరాజనాలు తెలిపారు. పసి పిల్లల నుంచి వృద్ధులు, వికలాంగులు, మహిళలు, రైతులు ఆటో యూనియన్ నాయకులు భారీ సంఖ్యలో ప్రజానీకం మహా పాదయాత్రకు మద్దతు పలుకుతూ గుండ్లపల్లి కి తరలివచ్చారు. కవ్వంపల్లి డౌన్ డౌన్ అంటూ చేతగాని ఎమ్మెల్యే రాజీనామా చేయాలంటూ చేసిన నినాదాలతో గుండ్లపల్లి స్టేజీ దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ శ్రేణులు దగ్ధం చేశారు. అనంతరం రసమయి బాలకిషన్ మాట్లాడుతూ గన్నేరువరం మండలాన్ని ఏర్పాటు చేసి రూ.71 కోట్లు మంజూరు చేస్తే మంజూరైన పైసలతో రోడ్డు వేయడానికి కూడా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు చేతకావడం లేదని విమర్శించారు. కమీషన్లపైనే దృష్టి సారించిన ఎమ్మెల్యే కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. మండల ప్రజలు నానా అవస్థలు పడుతుంటే ఆయనకు చీమ కుట్టినట్లు కూడా లేదని ఇప్పుడు అప్పుడు అని మూడు సంవత్సరాలు గడిపి తీరా యువజన సంఘాలు ప్రశ్నిస్తే నిధుల మంజూరుకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తాననడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా వెంటనే డబుల్ రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణారావు, మాజీ జడ్పిటిసిలు సిద్దం వేణు, మాడుగుల రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంప వెంకన్న, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాకాల మైపాల్ రెడ్డి, నాయకులు పుల్లెల లక్ష్మణ్, నేత సుధాకర్, తీగల మోహన్ రెడ్డి, కాంతాల విక్రం రెడ్డి, గూడెల్లి ఆంజనేయులు, గూడూరు సురేష్, తాడూరి వంశీకృష్ణారెడ్డి, అటికం శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, నేలపట్ల శంకర్ గౌడ్, అనుమండ్ల మల్లేశం, ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు జీల మధుతోపాటు బిఆర్ఎస్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు పెద్దఎత్తున మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతో రైతులకు అధిక లాభాలు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : శ్రీరాంపూర్ మండలం లోని పెగడపల్లి ,మంగపేట,ఆశన్నపల్లి, మడిపల్లి శివార్లలోని కూరగాయ, పసుపు, పూల తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బి.రాము పరిశీలించారు.ముఖ్యంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి, పత్తి, మొక్కజొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు,పామాయిల్ తోటల సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము అన్నారు.ఉద్యాన పంటలైన పామాయిల్,డ్రిప్, స్ప్రింక్లర్ ,డ్రిప్,పండ్లు, కూరగాయలకూ సంబంధించి అమలులో ఉన్న అన్నీ పథకాల ప్రయోజనాలు రాయితీలు పొందెందుకు తప్పకుండా రైతు పంటల నమోదు తప్పకుండా చేయాలన్నారు.ఈ మేరకు పంట మార్పిడి విధానం ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.పంట మార్పిడి తో రైతులకు ఆదాయ మార్గాలు ఏర్పడతాయాని,మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.బోర్ల కింద బావులా కింద డ్రిప్ తో ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పామాయిల్ తోటలు సాగు చేయాలన్నారు.ఇప్పుడు డ్రిప్, స్ప్రింకలర్ సబ్సిడీ లకి సంబందించి రైతులనుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కూరగాయల సాగులో మేలైన మల్చింగ్ పద్ధతిలో సాగు చేయాలన్నారు.వారితో పాటు ఎఈఓ సతీష్,ఉపసర్పంచ్ ఎరుకల మల్లయ్య,ఉద్యానవన రైతులు తిరుపతి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విజడమ్ స్కూల్‌లో శ్రీరామ హృదయ కలశ పూజ, శ్రీ వరలక్ష్మీ వ్రతం

ప్రజాపక్షం /రాయికల్ : రాయికల్‌లోని విజడమ్ హైస్కూల్‌లో శుక్రవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర,వరలక్ష్మి మహావ్రతం కార్యక్రమాలు విజ్ డమ్ విద్యాసంస్థ అధినేత జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జిల్లా బాధ్యులు ఎద్దండి నివేదిత ముత్యంపు రాజారెడ్డి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతన,సత్ప్రవర్తన,దేశ భక్తి పెంపొందించడంతో పాటు ఆచార్యులు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవడాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర పాఠశాలకు తీసుకవచ్చే భాగ్యం కలగడం అదృష్టమని అన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి, కలశానికి భక్తిశ్రద్ధలతో అక్షింతలు సమర్పించారు.ఈ కార్యక్రమం లో వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల యాదవ్, అంబల్ల శివ, మరింగంటి కళ్యాణాచార్యులు,లక్ష్మి ,సరోజ, రాణి,శశి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 23న ఎంసిఏఫ్ కార్యక్రమం

ప్రజాపక్షం/దిలావర్ పూర్ : ఈ నెల 23 తేదీన టిఎన్‌జిఒ భవనంలో నిర్వహించే మాల కో ఆర్డినేషన్ ఫోరం జిల్లా సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్‌సిఏఫ్ జెఏసికమిటీ నాయకులు బత్తుల రంజిత్, కొంతం మురళీధర్ అన్నారు. శుక్రవారం రోజున దిలావర్ పూర్ మండల లో మాల సంఘం నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా నాయకులు రావుల వినోదర్, సప్పల రవి,అరుణ్,రావుల రవి,సంజు,శ్రీనివాస్,కప్పకంటి ముత్యం,పలిక రావు,వినోద్,హర్ష, రావుల పురుషోత్తం,కంజర్ రాజారత్నం,బసన పల్లి,పోల పోశెట్టి,సురేష్,తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ప్రజాపక్షం /ముస్తాబాద్: ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను తెర్లుమద్ది గ్రామ ప్రజలకు సర్పంచ్ బైతి దుర్గమ్మ ఆధ్వర్యంలో ఘనంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రజలందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సౌజన్య, జిపిఒ రాజేందర్, వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగం, కొండం విష్ణు, గోక దివ్య స్వామి, రేషన్ డీలర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

ఎస్ఐ మహేష్

ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి: వాహనదారులు తప్పనిసరిగా వాహన నిబంధనలు పాటించాలని జక్రాన్‌పల్లి ఎస్ఐ మహేష్ సూచించారు. శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లేనిచో వారిపై జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అతి వేగంగా వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

## కిరాణ జనరల్ స్టోర్‌లో చోరీ

నగదు, వస్తువుల ఎత్తుకెళ్లిన దుండగులు

ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి: కిరాణ దుకాణంతో పాటు ఓ ఇంటిలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జక్రాన్‌పల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో శుక్రవారం ఉదయం శ్రీ లక్ష్మీ నరసింహ కిరాణ, జనరల్ స్టోర్‌లో చోరీ జరిగిందన్నారు. దుకాణ కౌంటర్‌లో ఉన్న లక్ష నగదు, సుమారు పది వేల విలువైన దుకాణంలో వస్తువులు చోరీ జరిగినట్లు షాపు యజమాని కె.నరేష్ ఫిర్యాదు చేశారన్నారు. అదేవిధంగా ఇదే దుకాణానికి 300మీటర్ల దూరంలో ఉన్న చింతల గంగారెడ్డి ఇంటి తాళాలు పగుల గొట్టి, ఇంట్లోని వస్తువులను గుర్తు తెలియని దుండగులు చిందరవందర పడేశారన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు బిఎఫ్ఎస్ఐ సబ్జెక్టుల్లో ఒక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.పెద్దన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీలోపు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రి కళాశాలలో తమ దరఖాస్తులను సమర్పించాలని ప్రిన్సిపల్ తెలిపారు. బిఎస్ఎఫ్ఐ బోధించుటకు ఎం.కామ్, ఎంబిఏ, నీట్ సెట్, పిహెచ్‌డి అనుభవం, అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 11గంటలకు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

ప్రజాపక్షం/ఎడపల్లి: శ్రావణ శుక్రవారం సందర్భంగా ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున వరలక్ష్మీ వ్రతాలు, సత్యనారాయణ, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. కొత్త బట్టలు వేసుకొని పీఠంపై కొత్త బట్టలు పరిచి వరలక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తి శ్రద్ధలతో వ్రతం ఆచరించారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు : కలెక్టర్



ప్రజాపక్షం/నిజామాబాద్ : ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్(పీజీ) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ఈ నెల 30న జరగనున్న నీట్ (పీజీ) 2026 పరీక్షను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నీట్(పీజీ) పరీక్షకు 265 మంది హాజరు కానున్నారని, ఆర్సపల్లిలోని ఎవి సెంటర్ ప్రైజెస్‌లో 175 మంది, మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ సెంటర్‌లో 90 మంది పరీక్షకు హాజరవుతారని కలెక్టర్ వివరించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. కాగా, ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని నీట్(పీజీ) పరీక్ష నిర్వహణలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయటంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ట్రేనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, డీయంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, కలెక్టరేట్ ఏఓ బాలరాజు పాల్గొన్నారు.

## రూ.500బోనస్‌కు సెప్టెంబర్ 10లోపు నమోదు తప్పనిసరి



ప్రజాపక్షం/ఎడపల్లి: తెలంగాణ ప్రభుత్వం వానకాలం 2026సీజన్‌లో సన్న వరి సాగు చేసే రైతులకు తీపి కబురు అందించింది. ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిన ఏడు ప్రత్యేక సన్న వరి రకాలను సాగు చేస్తున్న రైతులకు మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ తెలిపారు. అర్హులైన రైతులందరూ ఈ ఆర్థిక లబ్ధిని పొందడానికి సెప్టెంబర్ పదిలోపు తమ సాగు వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు విత్తనాలు పొందిన మార్గాన్ని బట్టి నమోదు ప్రక్రియను రెండు వర్గాలుగా వర్గీకరించారన్నారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను డీలర్లే స్వయంగా పోర్టల్‌లో నమోదు చేస్తారన్నారు. అలాగే సొంత విత్తనాలు, ఇతర రైతుల వద్ద లేదా పరిశోధనా స్థానాల నుంచి విత్తనాలు పొందిన వారు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి రైతు ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సన్న వరి సాగు చేసిన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, గడువు ముగిసేలోగా రైతులందరూ తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు.

## హెల్మెట్, సరైన పత్రాలు లేకపోతే వాహనాలు సీజ్



ప్రజాపక్షం/ఎడపల్లి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు. నిబంధనలు పాటించని వాహనాలను నేటి నుంచి సీజ్ చేయనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో, ప్రజలు అధికంగా సంచరించే ముఖ్య ప్రాంతాల్లో ఎడపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి సరైన పత్రాలు కలిగి ఉండటం వల్ల ఎదురయ్యే రక్షణను వాహనదారులకు వివరించారు. ఈ రోజు నుంచి మండల వ్యాప్తంగా వాహన తనిఖీలను కఠినతరం చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రతి ఒక్కరూ మార్గదర్శకాలను పాటిస్తూ పోలీసుల తనిఖీలకు సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘించి ఇబ్బందుల్లో పడకూడదని ఆమె ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

## జైరాం తాండా బిటి రోడ్డు నిర్మాణానికి మంత్రి సీతక్కకి వినతి

ప్రజాపక్షం /మామడ : మామడ మండలం జైరం తాండాకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కూచాడి శ్రీహరి రావు ,మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరా సహా),మహిళా & శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కకి వినతిపత్రం అందజేశారు.మామడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాథోడ్ సంతోష్,మాజీ ఎంపీటీసీ అన్వర్ సర్పంచ్ లు కైలాష్,కిష్టునాయక్ లు ఉన్నారు.

## ఫీల్డ్ సర్వే కోసం ఉద్యోగుల సర్కస్ పిట్లు

ప్రజాపక్షం/పెంబి : పెంబి మండలంలోని దొందారి గ్రామంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల సర్వే (వెరిఫికేషన్) నిమిత్తం మండల సర్వేయర్ రాజేష్ మరియు జిపిఓ గణేషులు అతి కష్టం మీద వాగులు వంకలు దాటుతూ బురద మాయమైన రోడ్డు సరైన రోడ్డు మార్గం లేకపోయినా రాళ్లు పెద్దపెద్ద బండరాళ్లు, ఉన్న విధి నిర్వహణలో మర్మూల గిరిజన పల్లె అయినా దొందరి గ్రామాన్ని చేరుకొని ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమి సర్వే పనులు సంపూర్ణంగా పూర్తి చేసుకుని మళ్లీ అతి కష్టం మీద మండల కేంద్రానికి చేరుకున్నామని సర్వేయర్ రాజేష్,జిపిఓ గణేషులు పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రజల సౌకర్యార్థం సరైన రోడ్డు మార్గం నిర్మించాలని వారు కోరారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో పది లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు పనులను గురువారం సర్పంచ్ రాథోడ్ శీలాబాయి ప్రారంభించారు.దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారు.నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాపక్షం/మావల: మావల మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని అధికారులు, నాయకులు తెలిపారు. ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యం రావు, ఎంపీఓ నందిని, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ స్వప్న అడెల్లు, వార్డు సభ్యులు, రేషన్ డీలర్ సుధీర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రజాపక్షం/ముప్కాల్ : మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లను శుక్రవారం ఘనంగా సన్మానించామన్నారు. ఈ సందర్భంగా వారికి శాలువ కప్పి మెమోంటోతో సత్కరించారు. సాయి స్టూడియో భోగ వెంకటరమణ, సుభాష్ స్టూడియో, సోలాంకి శుభాష్, శివ డిజిటల్ స్టూడియో మ్యాక శివకుమార్, సతీష్ స్టూడియో సతీష్, సంగీత స్టూడియో కిరణ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సిద్ధ రమేష్, ప్రధాన కార్యదర్శి మనోహర్, కోశాధికారి గంగాధర్, సీనియర్ సభ్యులు రమేష్, రాంరాజ్ పాల్గొన్నారు.

## బిడి కార్మికుల భారీ ర్యాలీ ధర్నాలను జయప్రదం చేయండి : టియుసిఐ

ప్రజాపక్షం/నిజామాబాద్ : అర్హులైన బీడీ కార్మికులకు జీవన భృతికై శనివారం జరిగే ర్యాలీ, ధర్నాలను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్లలో బీడీ కార్మికుల జీవనభృతి కూడా చేర్చాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు రాజీవ్‌గాంధీ ఆడిటోరియంనుంచి వేలాది మంది బీడీ కార్మికులతో ధర్నాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించి మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ర్యాలీ ధర్నాలను జయప్రదం చేయాలని బీడీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకంలో జీవనభృతి అంశం చేర్చకపోవటం అన్యాయమన్నారు. వెంటనే అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న పాల్గొన్నారు.

## 23 నుండి ఆటో బంద్

పిలుపునిచ్చిన ఎఐటియుసి

ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ : ఈనెల 23 అర్ధరాత్రి నుండి ఆటో బంద్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆటో, క్యాబ్, జీప్ జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిన్నెల హనుమాండ్లు అన్నారు. శుక్రవారం నిజామాబాద్ పాత బస్టాండ్ జీప్, ఆటో యూనియన్ అడ్డా దగ్గర గోడప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోకపోగా ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రస్తుతం నడుస్తున్న ప్రయివేటు ఓలో, రాపిడో వంటియాప్‌లు తీసివేసి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక యాప్‌ను తీసుకొచ్చి దాని ద్వారా ప్రజా రవాణా కల్పించాలన్నారు. తమ డిమాండ్ల సాధనకై ఆగష్టు 24వ తేదీ నుండి జరుగబోవు రాష్ట్ర బందును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి సంఘం ఆటో, క్యాబ్, జీప్ డ్రైవర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఎత్తైన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్ఠంచడం చరిత్రాత్మకం

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ ...

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : చారిత్రాత్మకమైన ఖిల్లా రామాలయంలో రాష్ట్ర కూట రాజులు నిర్మించి, ఛత్రపతి శివాజీ మహారాజ్ గురువు సమర్థ రామదాసు అభివృద్ధి చేసిన ఖిల్లా రామాలయంలో 101 అడుగుల ధర్మ ధ్వజాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శుక్రవారం నిజామాబాద్ హిందూ సంస్థల ఆధ్వర్యంలో నూట ఒక్క అడుగుల ధ్వజస్తంభ ఏర్పా టు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ గురు ప్రసాద్, కార్యదర్శి మరయ్య గౌడ్, మాజీ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, కోశాధికారి వాసు, గంట లింగం, హిందూ సంస్థల ప్రతినిధులు నరేష్, ప్రవీణ్, సూరి, సంతోష్, సాయిరాం, సాయి, సందీప్, బిజెపి కార్పొరేటర్లు, విహెచ్‌పి, భజరంగ్‌దళ్, ఏబివిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు లాభాలు



ప్రజాపక్షం / మందమర్రి: సేంద్రియ పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని వ్యవసాయ అధికారి రాజశేఖర్ తెలిపారు. మందమర్రి మండలంలోని ఆదిల్‌పేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించడం వల్ల నేల సారం పెరగడంతో పాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన దిగుబడులు వస్తాయన్నారు. ప్రస్తుతం ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారంపై ఆసక్తి పెరుగుతున్నందున ప్రకృతి పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. రైతులు స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకుంటూ పర్యావరణహిత పద్ధతులను పాటించాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగు మందులను తగ్గించి భూసారాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, కృషి సఖీలు, రైతులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థులకు మోక్షమెప్పుడో

### ఎరువుల షాపు దుర్వాసనతో విద్యార్థుల అవస్థలు



ప్రజాపక్షం / చెన్నూరు: చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాల భవనంలోని ఎరువుల దుకాణం నుంచి వచ్చే దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతూ రోగాల బారిన పడుతున్నారు. ఈ దుర్వాసన నుంచి విద్యార్థులకు ఎప్పుడు విముక్తి లభిస్తుందోనని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మండల వ్యవసాయాధికారి కవిత సదరు దుకాణాన్ని మరోచోటుకు తరలించాలని నోటీసులు జారీ చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే స్పందించి, ఎరువుల షాపును వేరే ప్రాంతానికి తరలించి నిరుపేద విద్యార్థులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి శ్యామ్ నియామకం

ప్రజాపక్షం / బెల్లంపల్లి : బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నూతన కమిటీలను డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు, స్థానిక ఎంఎల్‌ఎ గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈ కమిటీలను ఖరారు చేశారు. ఈ నియామకాల్లో భాగంగా పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి శ్యామ్‌ను నియమించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ సూచించారు.

# జీవో 97ను రద్దు చేయాలి

### మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



ప్రజాపక్షం / నస్పూర్ : పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఒ 97ను వెంటనే రద్దు చేయాలని మంచిర్యాల మాజీ ఎంఎల్‌ఎ నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్ చేశారు. జిఒ 97ను ఉపసంహరించుకోవాలని కోరుతూ మండలంలోని సిసి కార్నర్ వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులు, బిఆర్‌ఎస్‌వి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని బిఆర్‌ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఒ 97 వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో చేరే వెసులుబాటు ఉండేదని, తాజా ఉత్తర్వులతో విద్యార్థులు ఇంజనీరింగ్ చేయాలంటే తిరిగి ఇంటర్మీడియట్ చదవాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల విద్యార్థుల విలువైన సమయం వృథా కావడంతో పాటు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడకుండా తక్షణమే ఈ జిఒను రద్దు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలకు చరిత్రలో మనుగడ లేదని, వారి ఆగ్రహానికి గురికాకముందే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. పాలిటెక్నిక్ విద్యార్థులు, బిఆర్‌ఎస్‌వి నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టిబిజికెఎస్ నాయకులు, బిఆర్‌ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### డిఎంహెచ్‌ఒ నరేందర్ రాథోడ్



ప్రజాపక్షం / హాజీపూర్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అంటువ్యాధులు ప్రబలకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, దొనబండ గ్రామాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ అసంక్రమణ వ్యాధుల పరీక్షలు నిర్వహించి, వివరాలను ఎన్‌సిడి పోర్టల్‌లో నమోదు చేసి, బిపి, షుగర్ బాధితులను ప్రాథమిక దశలోనే గుర్తించి క్రమం తప్పకుండా మందులు అందజేయాలన్నారు. ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు ఇంటింటికీ తిరిగి కాలానుగుణ వ్యాధులు, నీటి ద్వారా సోకే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల్లో డెంగ్యూ, మలేరియా, సికిల్ సెల్ నిర్ధారణ కిట్లతో పాటు అవసరమైన మందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను నిల్వ ఉంచుకోవాలని, వైద్యులు ఆశ్రమ, గురుకుల పాఠశాలలను సందర్శించి కిచెన్ షెడ్లను, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేస్తూ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. దొనబండ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ సుధాకర్, పద్మ, వెంకట సాయి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల హామీలు అమలు చేయాలి



ప్రజాపక్షం / శ్రీరాంపూర్: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బిఎంఎస్ మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు చెల్ల విక్రమ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నస్పూర్ సిసిసి పరిధిలోని తహసీల్దార్ సంతోష్‌కు కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెల్ల విక్రమ్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.1000 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి కార్మికుడికి ఏటా రూ.15 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి సమయం గడుస్తున్నందున చెల్లించాల్సిన బకాయిలను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇవి ఆటోల విధానాన్ని రద్దు చేసి, రాపిడో వంటి ప్రైవేట్ సంస్థలకు బదులుగా ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించి డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23 అర్ధరాత్రి నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెలో జిల్లా ఆటో ఐక్య సంఘాల ఆధ్వర్యంలో పాల్గొంటామని స్పష్టం చేశారు.

## జిల్లా గ్రంథాలయంలో అదనపు గదులు నిర్మించాలి

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ టౌన్ : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో అదనపు గదుల నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థులు, నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రంథాలయానికి నిత్యం వచ్చే పాఠకుల సంఖ్యకు తగినట్లుగా సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనంలో చదువుకోవడానికి సరిపడా స్థలం, మౌలిక వసతులు లేకపోవడం వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠకుల కోసం ప్రత్యేకంగా మరిన్ని గదులను నిర్మించి, అవసరమైన అన్ని వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు జమీర్, రాహుల్, నవీన్, రాజేశ్, పవన్, సాయికృష్ణ పాల్గొన్నారు.

## నూతన ఆరే మరాఠా ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని నూతన ఆరే మరాఠ సంఘం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. మరాఠా జిల్లా అధ్యక్షులు సుదర్శన్ పటేల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాజీరావు పటేల్ భైంసా అధ్యక్షులు మోహన్ రావు,సర్పంచులు భుజంగ్ రావు,సునీల్ పటేల్ ,గంగాధర్ పటేల్ ,లోకేశ్వరం మండల అధ్యక్షులు కదం శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి సునీల్ సంతోష్,కోశాధికారి కదం శ్రీకాంత్,గౌరవ అధ్యక్షులు కళ్యాణ్,ప్రకాష్,ఆయా గ్రామాల మరాఠా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ టౌన్ : ప్రభుత్వ సంక్షేమ సేవలను ప్రజలకు మరింత సౌకర్యవంతంగా అందించేందుకే స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చిలివేరి వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 6వ వార్డులో రేషన్ డీలర్ రావుల రంగన్నతో కలిసి ఆయన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. అర్హులైన లబ్ధిదారులందరూ తమకు కేటాయించిన రేషన్ డీలర్లను సంప్రదించి స్మార్ట్ కార్డులను తీసుకోవాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, ప్రతి లబ్ధిదారునికి కార్డు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ రావుల రంగన్న, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

### సర్పంచ్ పేరం శ్రీనివాస్

ప్రజాపక్షం / జన్నారం: అడవులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సర్పంచ్ పేరం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో అటవీ సంపద పరిరక్షణ, అటవీ హక్కులపై స్థానిక ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన్‌పల్లి రేంజ్ ఎఫ్‌ఎస్‌ఒ హన్మంత రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడుకోవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందుతాయని తెలిపారు. అటవీ హక్కుల చట్టం ద్వారా లభించే హక్కులపై గ్రామస్తులకు, గిరిజనులకు అవగాహన కల్పించారు. చట్టబద్ధమైన హక్కులను వినియోగించుకుంటూనే అడవుల నరికివేతను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గ్రామ ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కుల కోసం 24న ఐటిడిఎ ముట్టడి

### మడావి వెంకటేష్

ప్రజాపక్షం / కాసిపేట: ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం ఈ నెల 24న చేపట్టనున్న ఉట్నూర్ ఐటిడిఎ ముట్టడిని విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడావి వెంకటేష్ పిలుపునిచ్చారు. కాసిపేట మండలంలో 2,000 ఎకరాల జంగ్ సిపాయి భూముల అక్రమ పట్టాలను రద్దు చేసి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లంబాడాలను ఎస్‌టి జాబితా నుంచి తొలగించాలని, ఏజెన్సీలో 1/70, పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పోలీస్ ఉద్యోగాల్లో ఆదివాసీలకు 75 శాతం రిజర్వేషన్లు, జిఒ 3 కొనసాగింపు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ప్రత్యేక డిఎస్‌సి నిర్వహించాలని కోరారు. టైగర్ జోన్ పేరిట గూడాల తరలింపును ఆపాలని, జిఒ 49, జిఒ 76లను రద్దు చేయాలని, కొమరం కాలనీ వాసులకు పట్టాలు, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కనక రాజు, కుడిమేత వసంత్, వల్క చిలకయ్య, కొడప అనంతరావు, సంగ్రభూమన్న, నైతం కృష్ణ, ఆడె బాదు, కుర్సింగ తిరుపతి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనుల ప్రారంభం

ప్రజాపక్షం / వాంకిడి : పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ అన్నారు. శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుర్నులే నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యతా ప్రమాణాలతో ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో తమ చిరకాల స్వప్నం నెరవేరుతోందని ఇంటి యజమానులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** వరలక్ష్మి వ్రతం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని త్రిశక్తి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం త్రిశక్తి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో త్రిశక్తి ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావన్‌పెల్లి రాజారాం, కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సజావుగా నిర్వహించారు.

**కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ ట్రినిటీ గర్ల్స్ జూనియర్ ఏసీ కళాశాలలో శ్రావణ మాస శుభ సందర్భంగా శ్రీ వరలక్ష్మి వ్రత మహోత్సవాన్ని అత్యంత వైభవంగా శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థినీలు లక్ష్మి దేవి పూజలో పాల్గొని అష్టోత్తర శతనామావళిని పఠిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పట్ల విద్యార్థినీలకు అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఏటా వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**గొల్లపల్లి :** శ్రావణ మాసంలో పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారం సందర్భంగా శ్రావణ మాసంలో లక్ష్మి దేవి అమ్మవారిని మనసారా పూజించి సకల సౌభాగ్యాలు కలగజేయాలని మహిళలు మండపాలను వివిధ రకాల పూలతో అలంకరించి నైవేద్యాలు సమర్పించి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.వరలక్ష్మి దేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా కుటుంబంలో సుఖ శాంతులు ,ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. వ్రతం చేసిన అనంతరం ముత్తయిదువులకు వాయినాలు అందజేశారు.పలు ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులతో సందడి నెలకొంది. శ్రావణ మాసంలో మహిళలు సాంప్రదాయాలు ,సంస్కృతిని ప్రతిబింబించేలా శ్రావణ శుక్రవారం ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**మెట్‌పల్లి :** వరలక్ష్మి వ్రతం సందర్భంగా మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి దేవాలయంలో సామూహిక కుంకుమ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ వరలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ఆర్యవైశ్య కుటుంబాలన్నీ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## జంగాల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా

### విజయ్ నియామకం

**ప్రజాపక్షం/ముత్తారం :** బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల అధ్యక్షుడిగా తూర్పటి విజయ్ నియమితులయ్యారు.ఈ మేరకు సమితి ఉన్నత నాయకత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది.తన నియామకానికి సహకరించి,ఈ బాధ్యతను అప్పగించిన బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు సిరిగిరి మన్యంకి,రాష్ట్ర అధ్యక్షులు కడమంచే సహదేవ్ కి, జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ కి,తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు సిరువాటి రమేష్ కి తూర్పటి విజయ్ తన హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## సర్‌సిల్క్ మార్కెట్‌ను రైతు బజార్‌గా మార్చాలి



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్క్ కూరగాయల మార్కెట్ స్థలాన్ని అక్రమ నిర్మాణాలు, కబ్జాల నుంచి విముక్తి చేసి రైతు బజార్‌గా అభివృద్ధి చేయాలని సిపిఎం, బిఆర్‌ఎస్ నాయకులు, రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని రామ్ మందిర్ వద్ద రైతులు కూరగాయలను రోడ్డుపై పడేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన కూరగాయలను పట్టణంలో విక్రయించుకునే హక్కును అధికారులు కాపాడాలని కోరారు. 1946లో సర్‌సిల్క్ కంపెనీ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్‌కు స్థలం కేటాయించి షెడ్లు నిర్మించారని, కరోనా వరకు రైతులు అక్కడే వ్యాపారాలు చేసుకున్నారని తెలిపారు. కరోనా సమయంలో రహదారిపైకి అనుమతించిన అధికారులు, ప్రస్తుతం రోడ్డుపై విక్రయించవద్దని, పాత మార్కెట్‌లోనే వ్యాపారం చేయాలని చెబుతున్నారన్నారు. అయితే పాత లాల్‌బహదూర్ శాస్త్రి కూరగాయల మార్కెట్ స్థలాన్ని కొందరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు, మాంసం దుకాణాలు ఏర్పాటు చేయడంతో రైతులు వ్యాపారం చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపించారు. మార్కెట్‌లోని అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి రైతు బజార్‌గా పునరుద్ధరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ముంజం ఆనంద్ కుమార్, కౌన్సిలర్ బాపూ రావు, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. శ్యామ్ రావు, బిఆర్‌ఎస్ నాయకులు వనముల రాము, షబ్బీర్, పోశం, కోనేరు శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## ఐదు అంచెల సహజ సాగుతో అధిక లాభాలు

### మండల వ్యవసాయ అధికారి వీరన్న



**ప్రజాపక్షం / జన్నారం :** తక్కువ పెట్టుబడితో పంటల వైవిధ్యాన్ని పెంచి అదనపు ఆదాయం పొందేందుకు ఐదు అంచెల సహజ వ్యవసాయ విధానం ఎంతగానో దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి వీరన్న తెలిపారు. శుక్రవారం మండలంలోని ధర్మారం గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో ఆర్‌పిఎల్ ఆధారిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల ఎడిఎ ఎం. కృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరన్న మాట్లాడుతూ ఒక ఎకరంలో పెద్ద చెట్లకు 25 నుంచి 30 అడుగులు, మధ్యస్థ చెట్లకు 12 నుంచి 15 అడుగులు, చిన్న చెట్లకు 6 నుంచి 10 అడుగులు, కూరగాయలు, పప్పు పంటలకు 2 నుంచి 4 అడుగులు, ఆకుకూరలకు 1 నుంచి 2 అడుగుల దూరం పాటిస్తూ ఐదు అంచెలుగా సాగు చేయవచ్చని వివరించారు. నేల స్వభావం, నీటి లభ్యతను బట్టి పంటల దూరంలో మార్పులు చేసుకోవచ్చన్నారు. ఎడిఎ ఎం. కృష్ణ మాట్లాడుతూ వరి సాగును తగ్గించి తక్కువ నీటితో పండే పప్పుధాన్యాల పంటలను సాగు చేయాలని, ఈ విధానం వల్ల జీవ వైవిధ్యం పెరిగి రైతులకు నిరంతర ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు లవన్ కృష్ణ, అఖిల్, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ రక్షణ చట్టం తేవాలి

**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** కొండమల్లేపల్లిలో హెచ్‌ఎం రూపారెడ్డి హత్యను నిరసిస్తూ ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ రక్షణ చట్టం తీసుకురావాలని ట్రస్మా నాయకులు డిమాండ్ చేశారు. ట్రస్మా పిలుపు మేరకు శుక్రవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేసి, సుమారు 800 మంది ఉపాధ్యాయులు కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఏవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు విష్ణువర్ధన్ రావు, జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ పాఠశాలల పరిసరాలను డ్రగ్ ఫ్రీ జోన్‌గా ప్రకటించాలని, పోలీసు పెట్రోలింగ్‌తో పాటు ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యాసంస్థలపై తప్పుడు ప్రచారాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులకు పూర్తి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రస్మా నాయకులు ఉదారి చంద్రమోహన్ గౌడ్, కస్తూరి పద్మ చరణ్, యార్లగడ్డ బాలాజీ, రాం వేణు, అఖిలేందర్ సింగ్, ఉస్మాన్ పాషా, దామెర్ల సిద్దయ్య, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్య పాల్గొన్నారు.




## టిఆర్‌ఎస్ గ్రామ, బూత్ ఇన్‌ఛార్జుల నియామకం

**ప్రజాపక్షం / కాసిపేట:** ప్రజా సమస్యల పరిష్కారానికి, స్థానిక అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకుడు సోదరి సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాసిపేట మండలంలోని వివిధ గ్రామాలకు, బూత్‌లకు ఇన్‌ఛార్జుల నియామక ప్రక్రియను ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు, జిల్లా ఇన్‌ఛార్జి ఉదారి చంద్రమోహన్ గౌడ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి బోడా జనార్దన్ సూచనలతో ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోదరి సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు యువత సంక్షేమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పార్టీ శ్రేణులు పాటుపడాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి నూతన ఇన్‌ఛార్జులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. మండల నాయకులు గంగాధరి రాజ్ కుమార్, కుమ్మరి అఖిల, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నిరుపయోగంగా బిఎస్ఎన్ఎల్ భవనం



**ప్రజాపక్షం / సిర్పూర్ టి:** సిర్పూర్ టి మండల కేంద్రంలోని బిఎస్ఎన్‌ఎల్ భవనం నిర్వహణ లేక నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంటోంది. ఒకప్పుడు టెలిఫోన్, ఇంటర్నెట్ సేవలతో నిత్యం ప్రజలతో కళకళలాడిన ఈ కార్యాలయం ప్రస్తుతం సేవల తగ్గుదలతో పూర్తిగా వెలవెలబోతోంది. భవనం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు తీవ్ర అపరిశుభ్రంగా మారాయి. విలువైన ప్రభుత్వ ఆస్తి ఏళ్లుగా వినియోగానికి నోచుకోకుండా పాడవుతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టి, ప్రజలకు ఉపయోగపడేలా తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## రహదారి మరమ్మతు పనులకు శ్రీకారం




**ప్రజాపక్షం / పెంచికలపేట్:** రైతులు, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పోతపల్లి గ్రామం నుంచి స్మశానవాటిక వరకు గల రహదారి మరమ్మతు పనులను సర్పంచ్ దుర్గం పోషన్న శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వ్యవసాయ పనులకు వెళ్లే ఈ మార్గం గుంతలమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారడంతో మరమ్మతులు చేపట్టాలని రైతులు గ్రామసభలో కోరారు. రైతుల సమస్యపై స్పందించిన సర్పంచ్ రహదారిపై ఏర్పడిన గుంతలను గ్రావెల్‌తో పూడ్చే పనులను చేపట్టారు. బురదమయంగా మారిన ప్రాంతాల్లోనూ మొరం పోయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. రహదారి మరమ్మతు పనులు ప్రారంభించడంపై రైతులు, గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పులులకు అనుకూల ఆవాసంగా సిర్పూర్ అడవులు

**ప్రజాపక్షం / సిర్పూర్ టి:** సిర్పూర్ టి అటవీ రేంజ్ పెద్దపులులకు అనుకూలమైన ఆవాసంగా మారిందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. దట్టమైన అటవీ విస్తీర్ణంతో పాటు నీరు, ఆహారం సమృద్ధిగా లభిస్తుండడంతో మహారాష్ట్ర సరిహద్దుల నుంచి వలస వచ్చే పులుల సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో పలు ప్రాంతాల్లో పులుల పాదముద్రలు, సంచార ఆనవాళ్లను గుర్తించినట్లు వెల్లడించారు. సిర్పూర్ టి రేంజ్ పరిధిలో పులుల రాకపోకలు పెరిగిన నేపథ్యంలో గ్రామాల సరిహద్దులు, పంట పొలాల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ, మహారాష్ట్ర అటవీ అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని సూచించారు.

## పశువుల ఆసుపత్రిలో కానరాని సేవలు

**ప్రజాపక్షం/సిర్పూర్ టి:** సిర్పూర్ టి మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో మూగజీవాలకు సరైన వైద్యం అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌చార్జి పశువైద్యుడు ప్రతిరోజూ అందుబాటులో ఉండటం లేదని, అత్యవసర సమయాల్లో వైద్య సాయం అందక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వ్యాధులు, జ్వరాలు ప్రబలే సమయంలో పూర్తిస్థాయి చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పూర్తిస్థాయి పశువైద్యుడిని, సిబ్బందిని నియమించి, ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



## శిశు మందిర్‌లో వరలక్ష్మి పూజ



ప్రజాపక్షం/బోథ్ : స్థానిక బోథ్ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ మీడియం స్కూల్లో వరలక్ష్మీ వ్రతం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండరాజేంద్రర్ గౌడ్ మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతం విశిష్టతను , వరలక్ష్మిని పూజిస్తే అష్టలక్ష్మి పూజలకుసమానమని, అష్టైశ్వర్యాలు అయినా సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి ,శాంతి , సంతోషము,శక్తి వంటివి లభిస్తాయని తెలియజేశారు.పాఠశాల మహిళ ఉపాధ్యాయినిలు,మహిళ పోషకులకు, సాంప్రదాయ పద్ధతి లో వాయనం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,పోషకులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నర్సాపూర్(జి) : శ్రావణ మాసం సందర్భంగా నర్సాపూర్ (జి) మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయాలతో పా టు ఇంట్లో అమ్మవారిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పసుపు, కుంకుమలు, పూలతో వరలక్ష్మి అమ్మవారిని అలంకరించి మహిళలు కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు.మండలంలోని గొల్లమాడ,తిమ్మాపూర్ జి నర్సాపూర్, కుప్టీ, రాంపూర్, బుర్ని,అర్లి,తురాటి,బామిని,నందన్ తదితర గ్రామాల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టు వస్త్రాలు ధరించి పూజల్లో పాల్గొన్న మహిళలతో గ్రామాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు,తీర్థప్రసాదాల పంపిణీ నిర్వహించగా, మహిళల భక్తి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికత కలగలిపిన వరలక్ష్మి వ్రత వేడుకలు మండల వ్యాప్తంగా కన్నుల పండుగగా నిలిచాయి.

## ఓబులాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/మల్లాపూర్ : ఓబులాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఖానాపూర్ న్యూ సింధు శ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా చేపట్టిన శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలను ఉచితంగా చేపట్టి మందులను అందజేశారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని గ్రామ సర్పంచ్ తోట మాధురి రాజిరెడ్డి హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి, ఉప సర్పంచ్ పొన్నం ప్రవళిక విజయ్, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల లక్ష్మణ్ డాక్టర్లు ఇమ్రాన్ పాషా, సన్ నెట్ కుమార్,సిబ్బంది గ్రామ ప్రజలకు నిధులు పాల్గొన్నారు.

## రూపారెడ్డి హత్యకు నిరసనగా నిర్మల్‌లో ప్రైవేట్ ఉపాధ్యాయులర్యాలీ




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నల్గొండ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె.రూపారెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఫోరం జిల్లా అధ్యక్షుడు షేక్ అన్సర్ పాషా నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 50 నుంచి 100 మంది ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి,ప్లకార్డులు చేతబూని పాల్గొనడం జరిగింది.ఈ నిరసన ర్యాలీ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా నుండి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా వరకు శాంతియుతంగా సాగింది. ప్రిన్సిపాల్ రూపారెడ్డిని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రభుత్వం తగిన రక్షణ, భద్రత కల్పించాలని ఉపాధ్యాయులు బిగ్గరగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఫోరం జిల్లా అధ్యక్షుడు షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ, సమాజానికి విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులపై ఇలాంటి దాడులు, హింసాత్మక ఘటనలు జరగడం అత్యంత విచారకరమని మండిపడ్డారు.రూపారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని, దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రైవేట్ ఉపాధ్యాయులు హరిదాస్, దినేష్, అర్షద్, సునీల్, ప్రవీణ్, రమేష్, మురాద్, రంజిత్ తో పాటు నిర్మల్ జిల్లా పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించవలసిందిగా వినతి



ప్రజాపక్షం/పెంబి: మండలంలోని ప్రజలు బస్సు సౌకర్యము లేక రాత్రిపూట మండల కేంద్రానికి గాని ఇతర గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించవలసి వస్తుందని పెంబి సర్పంచ్ మల్లేపల్లి స్వామి పేర్కొన్నారు.పెంబి గ్రామం నుండి ప్రతిరోజు వందలాది మంది విద్యార్థులు,ఉద్యోగులు,రైతులు, మరియు వ్యాపారులు వివిధ పనుల నిమిత్తం నిర్మల్ మరియు ఇతర పట్టణాలకు వెళ్తుంటారు.అయితే,రాత్రి సమయంలో నిర్మల్ నుండి పెంబి గ్రామానికి సరైన బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, వృద్ధులు,అనారోగ్యంతో ఉన్న వారు రాత్రి వేళల్లో గ్రామానికి చేరుకోవడానికి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు.కావున,ప్రజల సౌకర్యార్థం నిర్మల్ నుండి రాత్రి వేళల్లో పెంబి గ్రామానికి వచ్చేలా ఒక ఆర్టీసీ బస్సును కేటాయించి, దానికి మా పెంబి గ్రామంలోనే నైట్ హాల్ట్ (రాత్రి బస) సౌకర్యం కల్పించాలని ఆ బస్సు మరుసటి రోజు ఉదయాన్నే పెంబి నుండి నిర్మలకు సర్వీస్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటే విద్యార్థులకు, ఉద్యోగులకు,వ్యాపారస్తులకు దినసరి కూలీలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని సర్పంచ్ మల్లెపల్లి స్వామి కోరారు ఈ కార్యక్రమం లో నాగపూర్ సర్పంచ్ బోసు వెంకట రాములు లోతురే సర్పంచ్ సుదర్శన్,వేణు ,నగర్ సర్పంచ్ టీకం భీమావు ,మాజీ సర్పంచ్ అత్రం వసంతరావు ,ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## 22ఎ పేరుతో పేద ప్రజల భూములను దోచుకుంటున్నారు

### ఎంఎల్ఎ మహేశ్వర్ రెడ్డి ప్రశ్నలకు పొంగులేటి సమాధానం చెప్పాలి

### బిజెపి సీనియర్ నాయకులు రావుల రాంనాథ్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మంత్రి పదవి నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కిషోర్ గారికి మెమోరాండం సమర్పించారు.22 A పేరుతో పేద ప్రజల భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పొంగులేటికి సంబంధించిన అవినీతి ఆధారాలతో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అసెంబ్లీ వద్దకు వస్తే మంత్రి రాకుండా పారిపోవడం సిగ్గుచేటని తెలిపారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో 22A పేరుతో నిషేధిత జాబితాలో చేర్చిన భూముల వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తక్కల రమణ రెడ్డి,ముత్యం రెడ్డి, మెడిసెమ్మ రాజు,పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్,సుంకరి సాయి,పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు,పట్టణ బీజేపీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## శక్తి స్కీం పాలిటెక్నిక్ విద్యార్థులకు శాపం

ప్రజాపక్షం/కరీంనగర్: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలని, జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి పిటిసికి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో తీసుకువస్తున్న విధానాల ద్వారా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను ఐటిఐ,ఏటిసిలతో అనుసంధానం చేయడం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయమని అన్నారు.పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని, దాని ప్రమాణాలను మరింత మెరుగుపరచాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా డిప్లమా కోర్సులను ఇతర శిక్షణా కోర్సులతో అనుసంధానం చేయడం సరికాదని అన్నారు. ఈ నిర్ణయం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఉన్నత విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను బలోపేతం చేయాలని, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, రాష్ట్ర కమిటీ సభ్యులు సంజన, జిల్లా గర్ల్స్ కన్వీనర్ మానస, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్, భోగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు సన్నీ, సందేశ్, రాకేశ్, అభిషేక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శునకాల,వానర బెడదను తీరుస్తాం..!

### కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్

ప్రజాపక్షం/సారంగాపూర్: గ్రామంలో నెలకొన్నటువంటి తీవ్రమైన సమస్య కోతులు, కుక్కల ద్వారా చాలామంది గ్రామస్తులు గాయపడ్డారని వీటిని నివారించి ప్రధాన సమస్యకు పరిష్కారం చూపుతామని నూతనంగా కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన మునిమానుగల లక్ష్మన్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. శుక్రవారం సర్పంచ్ కోటేరు భూమన్న అధ్యక్షతన కోతులు కుక్కల నివారణకు నూతన కమిటీని ఏర్పాటు చేశారు.అధ్యక్షులుగా మునిమానుగల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా సైదు చందు, ప్రధాన కార్యదర్శిగా కూనపుల్ల నరసయ్య, కోశాధికారిగా దోకురు రాజేందర్, సలహాదారులుగా బింగి రాజన్న, కొట్ల గారి నారాయణరెడ్డి, బంగ్లా రాజు,,నర్సారెడ్డి, షేక్ ఫాహీమ్ తాటికొండ గోవర్ధన్, తోకల నరేష్, బుల్లోజి నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 23న ఉచిత క్యాన్సర్, కంటి పరీక్షల నిర్ధారణ శిబిరం

ప్రజాపక్షం/మానకొండూర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23 ఆదివారం రోజున ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మానకొండూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సౌజన్యంతో హైదరాబాద్‌లోని ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మల్లి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఊటూరు సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, వరహాల చారి, రేవెల్లి రాజలింగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి అరవింద్ జన్మదినం సందర్భంగా 500 టీషర్టుల పంపిణీ

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : బిజెపి నాయకుడు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల బీజేపీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో రాపెల్లి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ అనుప్ రావు చేతుల మీదుగా 500 టీషర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సురేష్ మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేందుకు టీ షర్టులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కస్తూరి లక్ష్మీ నారాయణ, ఇట్టెడి శ్రీధర్, పుస్తెమ్ మహేందర్, తోపారపు భూమేశ్వర్ తో పాటు బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతపై అవగాహన

ప్రజాపక్షం/సారంగాపూర్ : మండలంలోని యాకర్పల్లి గ్రామ పంచాయతీలో టి జి ఎన్ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ డి ఈ వెంకటేశ్వర్లు హాజరై రైతులకు,ప్రజలకు విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఆయనతో పాటు ఏ ఈ సాయి కిరణ్, విద్యుత్ శాఖ సిబ్బంది, యాకర్పల్లి సర్పంచ్ దివ్య నవీన్,గ్రామ రైతులు పాల్గొన్నారు.డి ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, రైతులు పొలాల వద్ద ఇనుప తీగలు వాడకుండా నైలాన్ తాళ్లను మాత్రమే వాడాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్‌ఫార్మర్లు, సర్వీస్ వైర్ల జోలికి వెళ్లవద్దని, ఏదైనా మరమ్మతులు ఉంటే 1912 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.అనంతరం రైతులకు అవగాహన కరపత్రాలు,నైలాన్ తాళ్లు పంపిణీ చేశారు.